
ఆల్విన్‌కాలనీ డివిజన్ జయనగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


ఓల్డుబోయినపల్లి చెక్‌పోస్టు వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్


ఫతేనగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్


బాలానగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి


ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌తో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ముువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం
- వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

కూకట్‌పల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ స్వాంతంత్ర్య దినోత్సవంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. శేషాద్రినగర్, ఏవీపీపురంతో పాటు పలుచోట్ల జాతీయ జెండాను ఎగువేశారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యానారాయణరావు డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్, అస్బెస్టాస్‌కాలనీలో జాండాను ఎగురవేశారు. ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

హైదర్‌నగర్ పరిధిలో..

హైదర్‌నగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల ప్రాణాల త్యాగబలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆల్విన్‌కాలనీ డివిజన్ జయనగర్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే గాంధీ జాతీయ జెండా ఎగురవేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పలుకాలనీలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. హైదర్‌నగర్ హైటెన్షన్ రోడ్డులో వ్యాపారులతో కలిసి టీపీసీసీ కార్యదర్శి మన్నే బాలాజీ, వివేకానందనగర్ బాగ్ అమీర్‌వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, హైదర్‌నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో నార్నె శ్రీనివాసరావు, సీపీఐ కార్యాలయం వద్ద నాయకులు, ఆల్విన్‌కాలనీ పీజేఆర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, వివేకానందనగర్‌లో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. భూదేవిహిల్స్‌లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ స్థానికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీలో కార్మికుల భవనం వద్ద జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తదితరులు


మూసాపేటలో వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్


బాలాజీనగర్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వడ్డేపల్లి రాజేశ్వరరావు, కర్ర వేణుగోపాల్


ఫతేనగర్‌లో జెండాను ఎగురవేసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్


హైదర్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


బాలానగర్‌లో కాంగ్రెస్ నాయకుడు పులి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో..


బాలాజీనగర్ సేవాలాల్‌నగర్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు


వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు


కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత తదితరులు


వివేకానందనగర్ బాగ్‌అమీర్ వార్డు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి


బోయినపల్లి డివిజన్ విద్యుత్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న డీఈ గోపాల్‌రావు


బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్ తదితరులు


కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన డీజీఎం వల్లూరి చిన్నబాబు.. చిత్రంలో డీజీఎం రామ్‌ప్రసాద్, ఆర్ఎం అనిల్ తదితరులు


పీజేఆర్‌నగర్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..


వివేకానందనగర్‌లో వేడుకల్లో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్


జాతీయ జెండాకు వందనం చేస్తున్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు తదితరులు


కేపీహెచ్‌బీలో టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పద్మాచౌదరి, ఎస్కే సత్తార్ తదితరులు


బాలాజీనగర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో హరి, సురేష్‌బాబు తదితరులు


మూసాపేట వార్డు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్


లులు మాల్‌లో జరిగిన వేడుకల్లో వాయుసేన విశ్రాంత అధికారి రాధాకృష్ణ, అబ్దుల్ ఖదీర్ షేక్, షరీఫ్ తదితరులు


కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో జరిగిన వేడుకల్లో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ తదితరులు


కేపీహెచ్‌బీ ఐదో ఫేజ్‌లోని జనసేన కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌గౌడ్ తదితరులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్ కూరగాయల ధరలు (కిలో.. రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 39, వంకాయ 23, బెండ 45, పచ్చిమిర్చి 40, బజ్జీ మిర్చి 55, కాకర 23, బీర 35, క్యాబేజీ 15, బీన్స్ 45, క్యారెట్ 45, గోబి పువ్వు 20, దొండ 25, చిక్కుడు 45, గోరు చిక్కుడు 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 43, ఆలుగడ్డ 23, కీర 23, దోస కాయ 15, సొర కాయ 15, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 35, ఉల్లి 24, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 30, పచ్చిబఠానీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పల్లికాయ 65, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి.

పదో తరగతి టాపర్లకు నగదు అందజేత



జనతానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి నగదు ప్రోత్సాహం లేఖను అందజేస్తున్న కలెక్టర్ మనూచౌదరి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చదువుకోవాలన్న ఆసక్తి ఉంటే ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో మూసాపేట జనతానగర్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులు సోనియా 579, త్రివేణి 572 మార్కులు సాధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో టాపర్లుగా నిలిచారు. వీరిద్దరికీ జిల్లా కలెక్టర్ మనూ చౌదరి శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహం మంజూరు చేస్తూ లేఖలు అందజేశారు. పిల్లలు బాగా చదివేలా ప్రోత్సహించి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేందుకు కృషి చేసినందుకు ప్రధానోపాధ్యాయురాలు నాగళ్ల కృష్ణకుమారిని కలెక్టర్ అభినందించారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

- భార్యే హత్య చేసిందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు

అల్లాపూర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ పీఎస్ పరిధిలో శుక్రవారం ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన మహమ్మద్ షాదుల్ (27)కు తబుష బేగంతో 2021లో వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల కుమార్తె ఉంది. ఆటో డ్రైవర్‌గా పనిచేసుకుంటున్న మహమ్మద్ షాదుల్ శుక్రవారం తమ ఇంట్లోనే మంచంపై విగత జీవిగా ఉండడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని భార్య సంఘటనా స్థలంలో లేకపోవడంతో ఆమె హత్యకు పాల్పడి ఉంటుందని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు అల్లాపూర్ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే అతడి మృతికి అక్రమ సంబంధం కారణం అయి ఉండొచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు.

వినాయక నిమజ్జనంలో సమస్యలు రానీయొద్దు

- అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి
- పోలీసు అధికారులకు జేసీపీ ఆదేశం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నిమజ్జనం కోసం ఊరేగింపుగా వచ్చే వినాయక విగ్రహాలతో పాటు ఈ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సైబరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) గజారావు భూపాల్ ఆదేశించారు. కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ (రంగధాముని చెరువు)ను ఆయన శుక్రవారం బాలానగర్ డీజీపీ సురేష్ కుమార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి, కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ కేవీ సుబ్బారావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల పార్కింగ్, లా అండ్ ఆర్డర్‌తో పాటు ట్రాఫిక్ పోలీసుల విధులను వివరించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. 24/7 పోలీస్‌లు నిఘా ఉంచాలని, నిమజ్జన కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసే వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్నీ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని పోలీసు అధికారులకు జాయింట్ కమిషనర్ గజారావు భూపాల్ సూచించారు.


కూకట్‌పల్లిలోని ఐడీఎల్ లేక్‌ను పరిశీలిస్తున్న సైబరాబాద్ జేసీపీ

పాత నేరస్థులు చట్టాలకు లోబడి ఉండాలి

బాలానగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంటుందని, నేరస్థులు చట్టాలకు లోబడి ఉండాలని బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న ఎంఎస్ఎంఈ ఆడిటోరియంలో బాలానగర్, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని 34 మంది నేరస్తులతో నిర్వహించిన సమావేశంలో నిందితులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏ చిన్న నేరం చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇతర నేరస్థులతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకుండా సరైన జీవనం కొనసాగించాలని సూచించారు. సమావేశానికి హాజరైన నిందితుల వేలి ముద్రలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాలానగర్ సీఐ నర్సింహరాజు, డీఐ సక్రం, సనత్‌నగర్ డీఎస్సై నాగరాజు, ఇతర క్రైం సిబ్బంది పాల్గొన్నారు.


పాత నేరస్థులకు సూచనలు చేస్తున్న బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి

గోవర్ధనగిరి తిరునాళ్లు ప్రారంభం

నేడు స్వామివారి కల్యాణం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న గోవర్ధన గిరి తిరునాళ్లు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మలేషియన్ టౌన్‌షిప్ ఎదురుగా ఉన్న వేణుగోపాల స్వామి ఆలయంలోని శ్రీకృష్ణుడ్ని ప్రత్యేకంగా అలంకరించారు. తొలిరోజు సాయంత్రం చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శనివారం ఉదయం 9 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామివార్ల మహాకల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్న సమారాధన, సాయంత్రం 7 గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకొని వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


చిన్నారుల ప్రదర్శన , ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు

స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి

ఫతేనగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫతేనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సమతానగర్‌లో హర్‌ఘర్ తిరంగా.. హర్‌గల్లి సమర్యేధ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ కో కన్వీనర్ గండ్లోళ్ల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో సమతానగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని గ్రీటింగ్ కార్డులు అందజేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్మోహన్, శశికిరణ్‌గౌడ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

మై హెల్త్ ఛాలెంజ్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-4 లోని శ్రావణి హాస్పిటల్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుని మై హెల్త్ ఛాలెంజ్‌ను శుక్రవారం ప్రారంభించింది. ఈ నెల 25వ తేదీలోపు రోజుకు ఏడు వేల అడుగులు నడిచే వారికి ఫ్రీగా సీబీపీ, ఆర్‌బీఎస్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేసి ఏఐ సహకారంతో ఆరోగ్య చిట్కాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆస్పత్రి సీఈవో చెట్టుపల్లి శ్రావణి పేర్కొన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు తమవంతు బాధ్యతగా ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించేలా కృషిచేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ, మాదాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు బాలాజీనగర్, కేపీహెచ్‌బీల్లో ఎమ్మెల్యే పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్లలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి కూకట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ వెనకాల ఉన్న ఐడీఎల్ నాలా, కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని నాన్ వెజ్ మార్కెట్లను పరిశీలిస్తారు. కార్పొరేటర్లు పగుడాల శిరీషబాబూరావు, మందడి శ్రీనివాసరావులతో అక్కడి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం అధికారులతో చర్చిస్తారు.

బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

బాలానగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్‌రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో అందజేసే పోలీస్ మెడల్‌కు ఆయన ఎంపికయ్యారు. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ మెడల్‌ను ఆయన అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ శాంతిభద్రతలు కాపాడడంలో ఆయన చేసిన సేవలకు గాను ఈ మెడల్ ఆయనకు దక్కింది. 1991వ బ్యాచ్‌కు చెందిన ఆయన ఖమ్మం జిల్లా కూనిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా తొలిసారి పోస్టింగ్ తీసుకున్నారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొంది ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి 2025లో బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. మెడల్ అందుకున్న ఆయన్ను బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించగా సీఐలు నర్సింహరాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.


సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అందుకుంటున్న ఏసీపీ నరేశ్‌రెడ్డి


అల్విన్‌కాలనీ డివిజన్ జయనగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


ఎంఐజీ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


వివేకానందనగర్ డివిజన్ బాగ్‌అమీర్ వార్డు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


హైదర్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


గచ్చిబౌలిలో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి


పీజేఆర్‌నగర్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో..

మువ్వన్నెలు మురిసేలా వేడుకలు

- ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం
- వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

హైదర్‌నగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగధనుల ప్రాణాల త్యాగబలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాలను హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆల్విన్‌కాలనీ డివిజన్ జయనగర్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే గాంధీ జాతీయ జెండా ఎగురవేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పలుకాలనీలలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. హైదర్‌నగర్ హైటెన్షన్ రోడ్డులో వ్యాపారులతో కలిసి టీపీసీసీ కార్యదర్శి మన్నే బాలాజీ, వివేకానందనగర్ బాగ్‌అమీర్‌వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, హైదర్‌నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో నార్నె శ్రీనివాసరావు, సీపీఐ కార్యాలయం వద్ద నాయకులు, ఆల్విన్‌కాలనీ పీజేఆర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, వివేకానందనగర్‌లో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. భూదేవిహిల్స్‌లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ వేడుకల్లో పాల్గొన్నారు.

భెల్‌కాలనీ పరిధిలో..

భెల్‌కాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని భెల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీల్లో ఘనంగా జరుపుకున్నారు. ఐఎన్‌టీయూసీ, బీయూఈటీయూసీ, వర్కర్స్ యూనియన్, బీఎంఎస్ కార్మిక సంఘ కార్యాలయాలు, ఎస్సీ అసోసియేషన్, ఎస్టీ అసోసియేషన్, ఓబీసీ అసోసియేషన్, పాఠశాలలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. భెల్ టౌన్‌షిప్‌లోని ప్రధాన చౌరస్తాలు, బ్యాంకుల్లో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.


పీజేఆర్ స్టేడియంలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి తదితరులు

కోహినూర్ కమ్యూనిటీలో..

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఖానామెట్‌లోని కోహినూర్ కమ్యూనిటీలో ఆరో రియాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో నాగర బెజుగం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. కేఎస్. రావు, రామచంద్రరాజు, డాక్టర్ కిరణ్‌కుమార్, మనోజ్, దేవివర ప్రసాద్, మనోహర్, మగపతి కిషోర్, వినయ్, ఆదిత్య ఝా, పి.శ్రీహరి, డాక్టర్ ఇస్రత్, రమణ పాల్గొన్నారు.


వివేకానందనగర్‌లో వేడుకల్లో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్


గచ్చిబౌలిలోని ఎస్కీలో జాతీయ జెండా ఎగురవేస్తున్న డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు


సీపీఐ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు


గచ్చిబౌలి బీఆర్ఎస్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా


శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న జడ్సీ హేమంత్, కార్పొరేటర్లు


పాపిరెడ్డికాలనీలో జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్


చందానగర్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఉపకమిషనర్ శశిరేఖ


జాతీయ జెండాను ఎగురవేస్తున్న వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షుడు మోహన్‌గౌడ్


సిటిజన్ కాలనీలో జెండాను ఎగురవేస్తున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ సమన్వయకర్త రఘునందన్‌రెడ్డి


భెల్ టౌన్‌షిప్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న చిన్నారులు, స్థానికులు


వేడుకల్లో పాల్గొన్న గచ్చిబౌలిలోని డిలైట్ హోమ్ వాసులు


శేరిలింగంపల్లి మసీద్‌బండలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్


వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు


ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన రెహమాన్


నిథమ్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న సిబ్బంది


శేరిలింగంపల్లి టీడీపీ కార్యాలయంలో జెండాను ఎగురవేసిన కట్ట వెంకటేష్‌గౌడ్


గోకుల్ ఫ్లాట్స్ రోడ్డు నంబర్ 19లో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న గోపీరెడ్డి, సుచ్చిరెడ్డి, శివరామకృష్ణ, పూర్ణ తదితరులు


కోహినూర్ కమ్యూనిటీలో వేడుకల్లో పాల్గొన్న నాగర బెజుగం తదితరులు


కేపీహెచ్‌బీ మలేషియన్ టౌన్‌షిప్‌లో 200 అడుగుల పొడవు, ఎనిమిది అడుగుల వెడల్పు జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ



గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీపీ అవినాష్ మహంతి, పోలీసు ఉన్నతాధికారులు

గోవింద క్షేత్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రారంభం


విశేష పుష్పాలంకరణలో రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి

భెల్‌కాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని గోవిందక్షేత్రంలో మూడు రోజుల పాటు జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్యవర్గ సభ్యులు రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి మూల విగ్రహాలకు పట్టు వస్త్రాలను సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం 5 గంటలకు నిత్యపూజలు, విశేష అభిషేకాలతో ఆగమశాస్త్రానుసారంగా వేడుకలను ప్రారంభించారు. సాయంత్రం తామర పుష్పాలతో అర్చన, సామూహిక కుంకుమార్చనలు, సుమంగళీ పూజ, వేద ఆశీర్వచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.



క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

మెడికవర్ ఆస్పత్రిలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు

హైటెక్‌సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి సినీ నటుడు, కాదంబరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాదంబరి కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్ భయంకరమైన వ్యాధి అనే అపోహలు తొలగించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ ఇండియా చీఫ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మహేష్ డెగ్లూర్కర్ మాట్లాడుతూ.. మెమ్మోగ్రాఫీ (రొమ్ముక్యాన్సర్), పాప్స్మీ క్యాన్సర్(సర్వికల్ క్యాన్సర్), పీయూఎస్(ప్రోస్టేట్ క్యాన్సర్) పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 31 వరకు ఉచిత పరీక్షలు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ రంగంలో గణనీయమైన వృద్ధి

- భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజా


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న బీహెచ్ఈఎల్ ఈడీ

భెల్‌కాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): విద్యుత్ రంగంలో భారత దేశం గణనీయంగా అభివృద్ధి సాధిస్తోందని భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజా అన్నారు. భెల్ టౌన్‌షిప్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు, సీఐఎస్ఎఫ్ జవాన్లు నిర్వహించిన పరేడ్, గౌరవ వందనం స్వీకరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి పునాదులైన పరిశ్రమలు గణనీయంగా అభివృద్ధి చెందాయన్నారు. భెల్ యాజమన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యసాధనకోసం కార్మికులు కృషి చేయాలన్నారు. అంకితభావంతో, ఐకమత్యంతో కార్మికులు పనిచేయాలని, సంస్థ అభివృద్ధికి మూలకారకులైన కార్మికుల సంక్షేమం కోసం యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహనీయులు రూపొందించిన ఆర్థిక విధానాల వల్ల భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతోందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో సీఐఎస్ఎఫ్ కమాండెంట్ మంజీత్‌కుమార్, జీఎంలు సంధ్యాకర్, చంద్రశేఖర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.


విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఘనంగా ప్రారంభమైన బోనాల ఉత్సవాలు

భెల్‌కాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భెల్ ఎంఐజీకాలనీలోని పోచమ్మ తల్లి ఆలయంలో మూడురోజుల పాటు జరిగే బోనాల మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంఐజీకాలనీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న అమ్మవారి ఆలయానికి వందేళ్ల చరిత్ర ఉందని స్థానికులు చెబుతున్నారు. నల్లగండ్ల గ్రామ సరిహద్దుల్లో వెలిసిన పోచమ్మతల్లి గ్రామదేవతగా భక్తులచే పూజలు అందుకుంటుండగా, ఎంఐజీ కాలనీ ఏర్పడడంతో ఈ దేవాలయం మరింత ప్రసిద్ధి చెందింది. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం విశేష పంచామృతాభిషేకం, సామూహిక నామార్చనలు జరిగాయి. సాయంత్రం సామూహిక సహస్ర కుంకుమార్చనలు జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు వివేకానంద, సురేందర్, రవి, రామాంజనేయులు, శ్రీనివాస్, నీలకంఠం, రాజు తదితరులు పాల్గొన్నారు. ఆదివారం బోనాల మహోత్సవం, తొట్టెల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.


సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

హైటెక్‌సిటీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): హైటెక్‌సిటీలోని ధ్రువ కాలేజ్ ఆఫ్ డిజైన్ అండ్ గ్రాడ్యుయేట్ స్టూడియోలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణుడి వేషధారణతో విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. స్టూడియో వైస్ చైర్మన్ మౌనికారెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలి

ఫతేనగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫతేనగర్ డివిజన్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సమతానగర్‌లో హర్‌ఘర్ తిరంగా.. హర్‌గల్లి సమర్త్‌ద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ కో కన్వీనర్ గండ్లోళ్ల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో సమతానగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని గ్రీటింగ్ కార్డులు అందజేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్మోహన్, శశికిరణ్‌గౌడ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు


తులసిమాల అలంకరణతో పెద్దమ్మతల్లి

భెల్‌కాలనీ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు వైభవంగా జరిగాయి. భెల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి ఆలయం ఆవరణలోని అన్ని ఆలయాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పద్మావతి, గోదా, సరస్వతి, యోగేశ్వరి అమ్మవార్లకు విశేష పంచామృతాభిషేకం, విశేష కుంకుమార్చనలు, అర్చనలు జరిగాయి. పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి తులసి మాలలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేయగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. శ్రీనివాసుని ఆలయంలో అష్టలక్ష్మి పూజ, సహస్ర పుష్పార్చన, హోమాలను ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఐజీ కాలనీలోని రామాలయం, గాయిత్రీ అమ్మవారి ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు, విశేష పూజలు నిర్వహించారు.

బాలానగర్ ఏసీపీ నరేశ్‌రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

బాలానగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్‌రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో అందజేసే పోలీస్ మెడల్‌కు ఆయన ఎంపికయ్యారు. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ మెడల్‌ను ఆయన అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ శాంతిభద్రతలు కాపాడడంలో ఆయన చేసిన సేవలకు గాను ఈ మెడల్ ఆయనకు దక్కింది. 1991వ బ్యాచ్‌కు చెందిన ఆయన ఖమ్మం జిల్లా కూనిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా తొలిసారి పోస్టింగ్ తీసుకున్నారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొంది ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి 2025లో బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. మెడల్ అందుకున్న ఆయన్ను బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించగా సీఐలు నర్సింహరాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.


మేడ్చల్ జిల్లా గ్రంథాలయ ఆవరణలో.. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు


చింతల్‌లోని భాగ్యరథి కళాశాలలో చైర్మన్ జయంశంకర్‌గౌడ్ తదితరులు


బాచుపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద ..


శివ శివానీ కళాశాలలో .. ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ డాక్టర్ శైలజాసంపతి


షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో... డీసీపీ శ్రీనివాసరావు


18వ డివిజన్‌లో.. మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, కాలనీవాసులు


నిజాంపేట కార్పొరేషన్ తిరుమల హిల్స్‌లో... కొలన్ హన్మంత్‌రెడ్డి తదితరులు

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీల్లోని ప్రధాన చౌరస్తాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఆవరణల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బ్రిటీష్ నియంతృత్వ పాలన నుంచి భారత దేశానికి విముక్తి కలిగించేందుకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు. వారి ఆశయాల సాధన కోసం మనందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి)


కుత్బుల్లాపూర్‌లో.. బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి


బాలయ్యనగర్ బస్తీలో.. కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు


ప్రగతినగర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో.. బీజేపీ నాయకురాలు కొల్లి మాధవి, డాక్టర్ ఎంఆర్‌ఎస్ రాజు తదితరులు


రంగారెడ్డినగర్ డివిజన్‌లో .. కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్ తదితరులు


బాచుపల్లి కేఆర్‌సీఆర్ కాలనీలో చిన్నారులతో కలిసి జెండా వందనంలో పాల్గొన్న సీఐ సతీశ్


ఉత్తమ సేవలందించిన ఎస్ఎఫ్ఏలను సన్మానించిన డీసీ మల్లారెడ్డి తదితరులు


సూరారంలోని కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, జర్నలిస్టులు


గండిమైసమ్మ చౌరస్తాలోని ప్రగతి డిగ్రీ కాలేజీలో.. బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, ఎన్‌సీసీ క్యాడెట్లు


నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో.. కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


గాజులరామారం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో.. ఈఈ చైతన్య భార్గవ్ తదితరులు


గండిమైసమ్మలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు


నిజాంపేట వార్డు కార్యాలయం వద్ద.. సీపీఐ నాయకుడు నర్సింహారెడ్డి, నాయకులు


కొంపల్లి మున్సిపల్ కార్యాలయ వద్ద.. కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు


గాజులరామారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో... డీసీ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి


సూరారం పోలీస్ స్టేషన్‌లో... సీఐ సుధీర్‌కృష్ణ, ఎస్ఐలు తదితరులు


జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్‌లో... సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు తదితరులు


చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద.. మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తదితరులు


జీడిమెట్ల పారిశ్రామికవాడలోని యూనియన్ కార్యాలయం వద్ద కార్మిక నాయకుడు చింతల నాగరాజు తదితరులు


సుభాష్‌నగర్‌లో.. మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి తదితరులు


కుత్బుల్లాపూర్‌లో.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్



పైప్‌లైన్ నుంచి లీకవుతున్న తాగునీరు

లీకేజీలను అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం

● వృథాగా పోతున్న తాగునీరు

పేట్ బషీరాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో కొన్ని ప్రాంతాల్లోని ప్రజలు అవస్థలు పడుతుండగా.. మరో వైపు అధికారులు తాగునీటి పైప్‌లైన్లకు ఏర్పడ్డ లీకేజీలను అరికట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేట్‌బషీరాబాద్‌లోని హర్ష ఆస్పత్రి ముందు దాదాపు 20 రోజుల నుంచి తాగునీరు వృథాగా పోతోందని, ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో కూడా తమకు తాగు నీరు సరఫరా కావడంలేదని జీడిమెట్ల డివిజన్‌లోని మీనాక్షి కాలనీవాసులు తెలిపారు. తమ కాలనీలోని నీటి సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీలు అవుతున్న ప్రాంతాలను గుర్తించి మరమ్మతులు చేసి కాలనీలకు తాగునీటిని సక్రమంగా అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.


హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వద్ద నిలిచిన వాహనాలు


చింతల్ నుంచి షాపూర్ వైపు వెళ్లే ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్

కిలో మీటర్ దూరం.. అరగంట సమయం

● చింతల్‌లో ట్రాఫిక్ పికర్

● అంబులెన్స్‌లో వెళ్తే అంతే సంగతులు !

కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ ప్రధాన రహదారి ట్రాఫిక్ పద్మవ్యూహంలో కొట్టుమిట్టాడుతోంది. రోజూ ఏదో ఒక చోట వాహనాలు అడ్డదిడ్డంగా వెళ్లడం, వాహనాలు నిలిచి పోవడం పరిపాటిగా మారుతోంది. ప్రధానంగా రిడ్స్ టవర్స్ యూటర్న్ వద్ద వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తుండటంతో వాహనాలు నిలిచి పోతున్నాయి. ఇక్కడ జరిగిన తప్పిదానికి కుత్బుల్లాపూర్ సర్కిల్ అంబేడ్కర్ చౌరస్తా, ఒక్కోసారి హెచ్‌ఎంటీలోని యూనియన్ బ్యాంక్ వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. అదే విధంగా చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వద్ద గల పాదచారుల సిగ్నల్ వద్ద ఆటోలను రోడ్డుపై ఇష్టానుసారంగా నిలుపుతున్నారు. ఫలితంగా వెనకాల ఒక వాహనం, దాని వెనకాల ఆర్టీసీ బస్సు. ఇలా ఐడీపీఎల్ చౌరస్తా వరకు కిలో మీటర్ మేర వాహనాలు టాఫిక్‌లో చిక్కుకుపోతున్నాయి. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 9 గంటల వరకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కిలో మీటర్ పొడవైన ఈ ప్రధాన రోడ్డులో ప్రయాణించాలంటే అరగంటకు పైగా సమయం పడుతోంది. దీంతో వాహనదారులు మరో రోడ్డులో రాకపోకలు సాగిస్తున్నారు. కాగా, పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను అంబులెన్స్‌లో ఆ మార్గంలో తీసుకెళ్తే ట్రాఫిక్‌లో చిక్కుకొని ఆసుపత్రికి చేరుకోక ముందే ప్రసవం అవుతుందని, కొన ఊపిరితో ఉన్న రోగి అయితే ప్రాణాలు కోల్పోవాల్సిందేనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


రోడ్డుపై పడి ఉన్న సూచిక బోర్డు దిమ్మె

ప్రమాదకరంగా సూచిక బోర్డు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే రోడ్డును చూపించేలా ఏర్పాటు చేసిన సూచిక బోర్డు దిమ్మెను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో కూలిపోయింది. కూలిన బోర్డు రోడ్డుపైకి ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, అధికారులు స్పందించి దానిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

ఓవర్‌లోడ్‌తో భవన నిర్మాణ సామగ్రి తరలింపు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు పాటించకుండా, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా టిప్పర్లు, ట్రాక్టర్లలో భవన నిర్మాణ సామగ్రిని, ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఓ ట్రాక్టర్ ట్రక్కులో దాని బాడీ కన్నా రెండు అడుగులు ఎత్తులో ఇసుకను నింపుకొని ట్రాఫిక్ పీఎస్ ముందు నుంచే తరలించడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లు, ట్రాకర్లను పోలీసులు చూసి చలాన్లు వేయకుండా ఉండేందుకు వాహనం నంబర్లు కనిపించకుండా డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇలా పరిమితికి మించి వాహనాల్లో తరలిస్తున్న భవన వ్యర్థాలు, ఇసుక ఎగిరి వచ్చి వెనుక వస్తున్న వాహనదారుల కళ్లలో పడుతున్నాయని, ఆ సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు భవన నిర్మాణ వ్యర్థాలు, ఇసుకను తరలించే వాహనదారులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బాలానగర్ ఏసీపీకి ఇండియన్ పోలీస్ మెడల్

బాలానగర్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్‌రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో అందజేసే పోలీస్ మెడల్‌కు ఆయన ఎంపికయ్యారు. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ మెడల్‌ను ఆయన అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తూ శాంతిభద్రతలు కాపాడడంలో ఆయన చేసిన సేవలకు గాను ఈ మెడల్ ఆయనకు దక్కింది. 1991వ బ్యాచ్‌కు చెందిన ఆయన ఖమ్మం జిల్లా కూనిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా తొలిసారి పోస్టింగ్ తీసుకున్నారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొంది ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్ రాచకొండ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి 2025లో బాలానగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. మెడల్ అందుకున్న ఆయన్ను బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ ప్రత్యేకంగా అభినందించగా సీఐలు నర్సింహరాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

విజృంభిస్తున్న డెంగీ

కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పెరుగుతున్న కేసులు • జాగ్రత్తలు తీసుకోకుంటే కష్టాలు తప్పవు

రంగారెడ్డినగర్ డివిజన్ విజయనగర్ కాలనీలో నీటి నిల్వలు, చెత్త కుప్పలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమిస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే మలేరియా, టైఫాయిడ్‌తో పాటు మరికొన్ని విషజ్వరాలు కూడా వస్తాయి. ఇందులో ప్రధానంగా డెంగీ ప్రమాదకరమైందని అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఈ వ్యాధి లక్షణాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రారంభంలో ఈ వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకుంటే మేలని, వ్యాధి తీవ్రతరమైన తర్వాత మేలుకుంటే కష్టాలు తప్పవని, వ్యాధి బారినపడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కనీస జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే..

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్లు ఉన్నాయి. పారిశుధ్య నిర్వహణ సరిగా లేకపోవడం, నీటి నిల్వల కారణంగా పెరుగుతున్న దోమల నివారణకు ఎంటమాలజీ అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో డెంగీ వ్యాధి విజృంభిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. దత్తాత్రేయ నగర్‌లో పదేళ్ల బాలుడు, వెంకటేశ్వరనగర్‌లో ఓ మహిళ(50), భాగ్యలక్ష్మికాలనీలో ఏడేళ్ల రాధేష్ మాధవన్, శ్రీకృష్ణనగర్‌కు చెందిన సుధాదేవి(35)లు డెంగీ బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి



ప్రతీ ఇంటి సమీపంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ఖాళీ టైర్లు, కూలర్లు, కొబ్బరి బొండాలు, కుండలు, వాటర్ బాటిళ్ల ఉంటే అందులో వర్షం నీరు చేరి లార్వా వృద్ధి చెందుతుంది. లార్వా పుట్టిన మూడు, నాలుగు రోజులకే ఏడిస్ దోమగా మారి కాటేస్తుంది. తక్షణమే నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలి. ఇళ్లలో పండ్లు, కూరగాయలు కుళ్లిపోతే వాటిపై దోమలు పెరిగే అవకాశముంది. అదే సమయంలో దోమల నివారణ మందును ఉపయోగించుకోవాలి.

- డాక్టర్ రిషిత, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు

డెంగీ వచ్చిన ప్రాంతాల్లో చర్యలేవి ?

డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుని నివారణ చర్యలు చేపట్టాలి. కానీ డెంగీ కేసులు నమోదైన దత్తాత్రేయనగర్, భాగ్యలక్ష్మికాలనీ, శ్రీకృష్ణానగర్, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని ఓ హోటల్ ముందు ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు పోసి మొక్కలను పెంచుతున్న దృశ్యం